# సేవాలాల్ జీవితం స్ఫూర్తిదాయకం



వర్గల్: సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రతాపరెడ్డి

వర్గల్, ఫిబ్రవరి 15 : సామాజికంగా వెనుకబడిన వర్గాలకు గిరిజన, బహుజనుల అస్తిత్వం కోసం సేవాలాల్ చేసిన కృషి మరువలేనిదని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం వర్గల్ మండలం నగరం తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలో ఆయన పాల్గొన్నారు. సేవాలాల్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు.

**రేబర్తిలో..**

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 15 : మద్దూరు మండలం రేబర్తిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి గోపాల్, ఎంపీటీసీ రాజు, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఫీల్డ్‌అసిస్టెంట్ ఐలయ్య, డాక్టర్ ప్రతిభ, ఏఎన్ఎం లలిత, అంగన్‌వాడీ కార్యకర్తలు జ్యోతి, అనురాధ, నిర్మల, ఆశకార్యకర్తలు యశోద, కవిత, కనకలక్ష్మి, సీఏ జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట గిరిజన కళాశాలలో..**

సిద్దిపేట, ఫిబ్రవరి 15 : సిద్దిపేట గిరిజన కళాశాల బాలుర వసతి గృహంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతిలో సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, తహసీల్దార్ దిలీప్‌కుమార్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




మద్దూరు(ధూళిమిట్ట): రేబర్తిలో నివాళులర్పిస్తున్న అధికారులు

## నూతన కమిటీ ఎన్నిక

కొండపాక, ఫిబ్రవరి 15 : హిందూ వాహిని మండల కమిటీని గురువారం సిద్దిపేట జిల్లా సంయోజక్ బసవరాజు ఆధ్వర్యంలో మండలంలోని దుద్దెడలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల సంయోజక్‌గా గజ్వేల్ శ్రీకాంత్, సహ సంయోజక్‌గా రాశులు కిషన్‌రావు, సమాచార సేకరణ ప్రముఖ్‌గా ప్రవీణ్, సంపర్కుగా చిలుముల కనకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుద్దెడ గ్రామకమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కష్టపడితేనే భవిష్యత్..

బెజ్జంకి, ఫిబ్రవరి 15: విద్యార్థి దశ నుంచి కష్టపడితేనే మంచి భవిష్యత్ ఉంటుందని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ ట్రైనర్ జనార్దన్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్వేరోనెట్ వర్క్ జిల్లా అధ్యక్షుడు బాబు, ఉపాధ్యాయులు నాగయ్య, బాలయ్య, నిర్మల ఉన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా..

- రూ.50 లక్షలతో బాలికల పాఠశాలల్లో ల్యాబ్ ఏర్పాటు
- మాజీ మంత్రి హరీశ్‌రావు చొరవతో డిజిటల్ విద్యాబోధన
- త్వరలో ప్రారంభించనున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కంప్యూటర్ ల్యాబ్

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 15 : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కృషితో సిద్దిపేట నియోజకవర్గం విద్యారంగంలో విరాజిల్లుతున్నది. ఇప్పటికే ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల గత ప్రభుత్వంలో హరీశ్‌రావు చొరవతో నాట్కో సౌజన్యంతో డిజిటల్ బోధన, కంప్యూటర్ ల్యాబ్‌తో కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. అదే తరహాలో మల్టీ పర్పస్ హైస్కూల్, గర్ల్స్ హైస్కూల్‌లను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం గర్ల్స్ హైస్కూల్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు కృషితో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు డిజిటల్ బోధనకు 8 క్లాస్ రూమ్‌ల్లో 8 స్క్రీన్లను ఏర్పాటు చేశారు. దాదాపు రూ.50 లక్షల సీఎస్ఆర్ నిధులతో గర్ల్స్ హైస్కూల్‌లో 21 కంప్యూటర్లతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటైంది. పనులు తుది దశకు చేరుకున్నందున త్వరలోనే మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రారంభించనున్నారు. తమ పాఠశాలను ఒక కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తూ.. కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఒక అన్నలా ప్రోత్సహిస్తూ తమలో వెలుగులు నింపుతున్న హరీశ్‌రావుకు విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# యాసంగికి నీటిని విడుదల చేయాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 15: హల్దీవాగు పరీవాహక ప్రాంతంలో రైతులు సాగు చేసిన పంటలకు నీళ్లు లేక ఎండిపోతున్నయని అందుకు కొండపోచమ్మ సాగర్ నుంచి సంగారెడ్డి కెనాల్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటలకు సాగునీటిని వదిలి పంటలకు జీవంపోయాలని గురువారం శాసనమండలిలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి కోరారు. భూగర్భజల మట్టం తగ్గడంతో యాసంగిలో సాగు చేసిన పంటలు ఎండిపోతుండడంతో రైతులు ధర్నాలు చేస్తున్నరని వారిని దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా సాగునీళ్లు వదిలే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అందుక సమాధానంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణ, గోదావరి బెసిన్‌లోని రిజర్వాయర్‌లో నీళ్లు తక్కువగా ఉన్న మాట వాస్తవం. తాగునీటి అవసరాల కోసం ప్రత్యామ్నాయం చూస్తున్నమని, ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తప్పకుండా ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి అవకాశం ఉంటే సాగునీళ్లను హల్దీవాగులోకి వదిలేందుకు ప్రయత్నిస్తామన్నారు.

## ర్యాలీని విజయవంతం చేయాలి

బీడీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహులు

సిద్దిపేట, ఫిబ్రవరి 15 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లయినా రైతాంగ, కార్మికవర్గ ప్రజా సమస్యలను పరిష్కరించలేదని రాష్ట్ర కార్యదర్శి బీడీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంచే నర్సింహులు అన్నారు. గురువారం సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలో 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో ఉంది. అచ్చేదిన్ అంటే ఇదేనా అన్నారు. కార్మికులంతా నేడు (శుక్రవారం) హైస్కూల్ గ్రౌండ్ నుంచి 10 గంటలకు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని బీఆర్టీయూ రాష్ట్ర కమిటీ కార్మికులకు పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీడీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శోభన్ పట్టణాధ్యక్షుడు బాయికాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



మర్కూక్: స్వయంపాలన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మర్కూక్, ఫిబ్రవరి 15 : మండలకేంద్రంలోని మర్కూక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, రమణారావు, నరహరి, ప్రసాద్, సుజాత, వందన, పద్మారెడ్డి, నాగేశ్వర్‌రావు, కృష్ణ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

**రామ్‌సాగర్‌లో..**

రాయపోల్, ఫిబ్రవరి 15 : రామ్‌సాగర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు శివలింగం బహుమతులు అందజేశారు. డీఈవోగా హర్షిత, ప్రధానోపాధ్యాయులుగా శ్రీవల్లిక, ఉపాధ్యాయులుగా అభినయ్, భరత్, భరణి, మారుతి వ్యవహరించారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 15 : ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వాహణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా జనరల్, ఒకేషనల్ గ్రూపులు కలిపి మొత్తం 20,949 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. వీరిలో 9,831 మంది మొదటి సంవత్సరం, 11,118 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 44 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. పరీక్షల నిర్వహణ విషయంలో ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలకు సమన్వయ కమిటీ సంప్రదింపులు కొనసాగాలని, సమస్య తీవ్రత విషయంలో ప్రతి సందర్భాన్ని కలెక్టర్‌కు నివేదించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పలత, వైద్యాధికారి

దుబ్బాక, ఫిబ్రవరి 15 : గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందికి దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పలతా కిషన్‌రెడ్డి సూచించారు. గురువారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (పీహెచ్‌సీ) అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో రోగులకు వైద్య సేవలు, గ్రామాల్లో ప్రజలకు అందిస్తున్న వైద్యం, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల కేటాయింపుపై తీర్మానం చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి హిమబిందు, సీడీపీవో చంద్రకళ ఉన్నారు.

# ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

గజ్వేల్, ఫిబ్రవరి 15: విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకోవాలని, అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఏసీపీ బాలాజీ అన్నారు. గురువారం బాలిక ఎడ్యుకేషన్ హబ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తులపై జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలను చెపొద్దన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐలు సైదా, లతీఫ్, ఎస్సైదుర్గ, ప్రిన్సిపాల్ శశికళ, అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఏసీపీ బాలాజీ

## సమ్మెను జయప్రదం చేయాలి

గజ్వేల్, ఫిబ్రవరి 15 : దేశవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించే సమ్మెలో కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం కొడకండ్ల, ప్రజ్ఞాపూర్ గ్రామాల్లోని పరిశ్రమలకు సమ్మె నోటీస్ అందజేశారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆర్థిక సాయం

దుబ్బాక, ఫిబ్రవరి 15: మండలంలోని పెద్దచీకోడులో పేద యువతి బండ నిఖిల వివాహానికి సమర్థ మహారాజ్ ఆశ్రమం వారు రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. పేద కుటుంబానికి చెందిన నిఖిల వివాహానికి ఆర్థిక సాయం అందించడంపై బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఫ్యాక్టరీని రద్దు చేయాలి

బెజ్జంకి, ఫిబ్రవరి 15: మండలంలోని గుగ్గిళ్ల గ్రామ శివారులో నిర్మించే ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని నర్సింహులపల్లి గ్రామస్తులు గురువారం తహసీల్దార్ శ్యామ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను వివరించారు.

## నులిపురుగులను నిర్మూలిద్దాం

బెజ్జంకి, ఫిబ్రవరి 15 : నులిపురుగుల నిర్మూలనపై మండలంలోని ముత్తన్నపేట గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈనెల 20న అంగన్‌వాడీ కేంద్రంలో నులిపురుగుల నిర్మూలన మాత్రలను పంపిణీ చేస్తారని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రేణుక, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచడము ఏమనగా శ్రీ సందెల దుర్గా ప్రసాద్ తండ్రి బాలయ్య, నివాసం సిద్దిపేట గారికి, రిజిస్టర్ విక్రయ దస్తావేజు నం. 5105/2022 ఎస్ఆర్ఓ, సిద్దిపేట ద్వారా సంక్రమించిన సిద్దిపేట పట్టణములో గల సర్వే నం. 2206 మహేశ్వర్ నగర్ లోని ఇంటి నం. 12-3-103/3/2 నకు సమీపమున గల ఖాళీ స్థలము విస్తీర్ణం 150.00 చదరపు గజాలు గల ఆస్తిపై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో లోన్ మంజూరి కొరకు దరఖాస్తు చేసుకున్నారు. కానీ శ్రీ సందెల దుర్గా ప్రసాద్ గారు సదరు ఆస్తి యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నం. 492/1985 ఎస్ఆర్ఓ, సిద్దిపేటలో రిజిస్టర్ కాబడినది పోయినట్లు తెలిపినారు. కావున పై ఆస్తి పై గానీ, ఒరిజినల్ లింకు దస్తావేజు విషయంలో గానీ ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు ఉన్న సంబంధిత ఒరిజినల్ ఆధారాలతో (7)దినములలోగా నా కార్యాలయంలో సంప్రదించగలరు. గడువు తరువాత నా క్లయింటు బ్యాంకు సంబంధిత డాక్యుమెంట్ యొక్క నకలు కాపీలతో శ్రీ సందెల దుర్గా ప్రసాద్ గారికి లోన్ మంజూరు చేయుదురు. తదుపరి ఎవరి ఆక్షేపణలు చెల్లనేరవు.

సం/- కె. సాయి నారాయణ, అడ్వకేట్
సిద్దిపేట. సెల్: 9848319114

# సిద్దిపేట ఏసీపీగా మధు



సీపీ అనురాధకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన ఏసీపీ మధు

సిద్దిపేట టౌన్/సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 15 : సిద్దిపేట ఏసీపీగా మధు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన సురేందర్‌రెడ్డిని ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు. నూతన ఏసీపీగా వచ్చిన మధు గురువారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయాలని అదేశించారు.

**సీపీని కలిసిన ట్రాఫిక్ ఏసీపీ**

సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సుమన్ కుమార్ గురువారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధను కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సిద్దిపేట, గజ్వేల్ పట్టణల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**చేర్యాల కమిషనర్ బాధ్యతల స్వీకరణ**

చేర్యాల, ఫిబ్రవరి 15 : చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా రమేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా పనిచేసిన రాజేంద్ర కుమార్ నిజామాబాద్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో మంచిర్యాల జిల్లా నాసాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేస్తున్న రమేశ్ బదిలీపై చేర్యాలకు వచ్చారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేశ్‌ను మున్సిపల్ ఉద్యోగులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానంగా పట్టణంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.

**బాధ్యతల స్వీకరణ**

సిద్దిపేట, ఫిబ్రవరి 15 : సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా కట్టంగూరి ప్రసన్నరాణి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం చేసిన బదిలీల్లో భాగంగా మహబూబాబాద్ నుంచి బదిలీపై వచ్చారు. పాలకవర్గ సభ్యుల సమన్వయంతో సిద్దిపేట అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. శానిటేషన్, హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ




అక్కన్నపేట: నివాళులర్పిస్తున్న నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్

అక్కన్నపేట, ఫిబ్రవరి 15 : మండలంలోని గౌరవెల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురాములు తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పరశురాములను పరామర్శించారు. నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అరుణ్‌కుమార్(చిగురుమామిడి), ఇరుగు రమేశ్(అక్కన్నపేట), బస్వరాజ్ నాగరాజ్, ప్రేమ్‌కుమార్(హుస్నాబాద్ టౌన్), నవీన్‌రెడ్డి(హుస్నాబాద్‌రూరల్), వజ్జపల్లి శ్రీనివాస్(కోహెడ), మర్రి మల్లేశ్(భీమదేవరపల్లి), గుండేటి సతీశ్(ఎల్కతుర్తి), స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కలనీలో..**

గజ్వేల్, ఫిబ్రవరి 15 : గజ్వేల్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని బ్రాహ్మణ బంజేరుపల్లికి చెందిన పురోహితుడు పద్మనాభశర్మ కుమారుడు కొరిడే అనిరుథ్ శర్మ(22) పాండిచ్చేరిలోని టెక్నాలజీ యూనివర్సిటీలో బీటెక్ చేస్తున్నాడు. మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో అనురుథ్ శర్మ మృతి చెందాడు. గురువారం మృతదేహాన్ని ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మొగిపురుగును నివారిద్దాం



వరిని పరిశీలిస్తున్న అధికారులు

తొగుట ఫిబ్రవరి 15 : వరిలో మొగిపురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిపేటలో వ్యవసాయ సాగును పరిశీలించారు. ఆయన వెంట ఎంపీటీసీ వెల్పుల స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులు కుమ్మరి స్వామి తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై పరశురాములు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 15 : సైబర్ నేరాలపై గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మిరుదొడ్డి ఎస్సై పరుశరాములు అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ పల్లెల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరు గా పోలీసు స్టేషన్ వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## పొలంలో ప్రమాదవశాత్తు పడి వ్యక్తి మృతి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 15 : ప్రమాదవశాత్తు కాలుజారి పొలంలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గురువారం భూంపల్లి ఎస్సై భువనేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె గ్రామానికి చెందిన బైండ్ల శ్రీకాంత్ (30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇదే క్రమంలో బుధవారం రాత్రి పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడు. ఒడ్డుపై నుంచి నడుస్తూ కాలు జారి పొలంలో పడి మృతి చెందాడు. మృతుడి భార్య బాలలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 15 : ప్రజా సేవ చేయడమే తన లక్ష్యమని యువజన నాయకుడు జీడిపల్లి వినోద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవాలయ అభివృద్ధికి జగదేవ్‌పూర్‌కు చెందిన సామాజిక కార్యకర్త యూత్ నాయకుడు జీడిపిల్లి వినోద్‌రెడ్డి రూ. లక్ష విరాళం అందజేశారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతిచెందిన కృష్ణమూర్తి, నూర్జహల కుటుంబాలను పరామర్శించి, బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం రంగనాయక స్వామి ఆలయ నిర్వాహకులు ఆయనను సన్మానించారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయికుమార్, సల్మాన్, అప్సర్, యువతరం, భగత్‌సింగ్ యూత్ సభ్యులు ఉన్నారు.

# సేంద్రియ ఎరువు తయారీ భేష్



హుస్నాబాద్‌లో సేంద్రియ ఎరువు తయారీని పరిశీలిస్తున్న కమిషనర్ మల్లికార్జున్

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 15 : హుస్నాబాద్‌లో సేంద్రియ ఎరువు తయారీ బాగుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అన్నారు. పట్టణంలోని డీఆర్‌సీసీ కేంద్రం, నర్సరీ, ఎఫ్ఎస్‌టీపీ, ఎల్లమ్మచెరువును గురువారం ఆయన పరిశీలించారు. పట్టణంలోని ఇండ్ల నుంచి, ప్రతి శుక్రవారం అంగడి నుంచి తీసుకువస్తున్న తడిచెత్తతో సేంద్రియ ఎరువును తయారు చేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించి సిబ్బందిని అభినందించారు. అనంతరం స్థానిక రేణుకాఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, జూనియర్ అసిస్టెంట్ జాలిగం శంకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాధిక్, డీఆర్‌సీసీ ఇన్‌చార్జి సమతతో పాటు పలువురు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులపై సర్వే



మద్దూరులో సర్వే చేస్తున్న అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 15 : మద్దూరు మండల కేంద్రంలో 2015-16లో స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను గురువారం మద్దూరు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో రామ్మోహన్ ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ కింద మద్దూరులో 38 మంది మరుగుదొడ్లను నిర్మించుకున్నారని, వారికి వివిధ కారణాల వల్ల గతంలో బిల్లుల చెల్లింపులు నిలిచి పోయినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బిల్లుల చెల్లింపుల కోసం ఇంటింటి సర్వే చేసి, రావల్సిన బిల్లుల వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. ఏపీఎం బాబురావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు దాసు మహేందర్, కారోబార్ మహేందర్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి పాటుపడాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 15 : గ్రామల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మద్దూరు గ్రామ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో రామ్మోహన్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నెలకొనకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో రామ్మోహన్‌ను వివిధ శాఖల ఉద్యోగులు సన్మానించారు. ఎంపీటీసీ కనకమ్మ, పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పాటించాలి

కుకునూర్‌పల్లి, ఫిబ్రవరి 15 : గ్రామాల్లో పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేకాధికారి నాగేందర్ అన్నారు. గరువారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమ ముగింపు సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యదర్శి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందనలు

కొండపాక, ఫిబ్రవరి 15 : సిద్దిపేట జిల్లా ఇంగ్లిష్ లాంగ్వేజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి డ్రామా పోటీల్లో మండలంలోని దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా హెచ్ఎం లక్ష్మి విద్యార్థులను అభినందించారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

అదనపు కలెక్టర్ అగర్వాల్



అంతకపేట గ్రామ సభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

అక్కన్నపేట, ఫిబ్రవరి 15 : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. గురువారం మండలంలోని అంతకపేటలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమ ముగింపు గ్రామసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ , గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ పరిశుభ్రతను గమనించారు. మహిళాసంఘాల సభ్యులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టిందన్నారు. పరిసరాల పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. చెత్త, చెదారాన్ని రోడ్లపై వేయకుండా తడి, పొడి చెత్తను వేరు చేసి జీపీ ద్వారా వచ్చే చెత్తను ట్రాక్టర్లలోనే వేయాలన్నారు. ప్రతి కుటుంబం ఇంటి ఎదుట మొక్కలు పెంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవన్నారు.

గ్రామంలో నీటి లీకేజీలు లేకుండా, స్వచ్ఛమైన తాగునీరు సరఫరా, వీధిదీపాలు వెలిగేలా, మురుగు కాల్వ లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని వైకుంఠధామం, డంపింగ్‌యార్డు, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, క్రీడాప్రాంగణాలను వినియోగంలో ఉండేలా చేయాలన్నారు. వేసవి నేపథ్యంలో నర్సరీలోని మొక్కలు, నాటిన మొక్కలను కాపాడాలన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో పని చేసిన గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మహేశ్, తహసీల్దార్ సంజీవ కుమార్, ఎంపీడీవో భానోతు జయరాం, ఎంపీవో కవి కుమార్, ఎంపీటీసీ కంది రజితాశ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.